


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY

Accredited by NAAC With 'A++' Grade

ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in

aulooksvizag2019@gmail.com

ఫోన్ : 0891-2844000

FEBRUARY 11 - 17, 2024

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. M.James Stephen

సంపుటి : 2 | సంచిక : 105 | పేజీలు : 6

### వర్చువల్‌గా ప్రారంభించిన మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి

### ఫుడ్ ప్రాసెసింగ్, ఎక్స్‌పోర్ట్‌కు ఉపయుక్తంగా నిలుస్తుందని వెల్లడి

### రూ.18 కోట్లతో 3 దశల్లో అభివృద్ధి చేస్తాం.. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

### ఫుడ్ టెస్టింగ్, సర్టిఫికేషన్‌తో అంతర్జాతీయ ఎగుమతులకు ప్రోత్సాహమని వెల్లడి



# ఏయూలో ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీ ప్రారంభం

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** రాష్ట్ర ప్రభుత్వం, ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ తోడ్పాటుతో ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఫుడ్ టెస్టింగ్, స్టాండడైజేషన్ సెంటర్ ప్రారంభమైంది. ఏయూలో జరిగిన ఈ సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, ఎమ్మెల్సీ వరుధు కల్యాణి, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ పాల్గొనగా రాష్ట్ర అగ్రికల్చర్, కో- ఆపరేషన్, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి వర్చువల్ విధానంలో ఈ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్ వ్యాపార అవసరాలు, ఎగుమతుల్లో ఈ సెంటర్ కీలకంగా నిలుస్తుందన్నారు. సాధ్యమైనంత త్వరగా కార్యకాలాపాలు విస్తృతం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఫుడ్ ప్రాసెసింగ్-ఎక్స్‌పోర్ట్ రంగాలకు ఉపయుక్తమైన ప్రయోగాలకు వేదికగా నిలిపేందుకు ఈ ల్యాబ్ సేవలు అందించనుందన్నారు. తొలి దశలో రూ.10 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ నిధులతో ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఈ సెంటర్ ఏర్పాటైంది. ఇందులో భాగంగా ఏపి ఫుడ్ సొసైటీ విడుదల చేసిన మొదటి విడత రూ.5 కోట్ల నిధులతో ప్రయోగశాలకు అవసరమైన అధునాతన పరికరాలను కొనుగొలుజేసి ల్యాబ్‌ని ప్రారంభించారు. 2వ దశలో మరొక రూ.5 కోట్లతో దీనిని మరింత సమర్ధవంతంగా ఆధునాతన వసతులతో అభివృద్ధి తరువాయి 2 లో

## ఎడెక్స్ ఎంఓయూతో

# రాష్ట్ర యువతకు ఉన్నత భవిష్యత్

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎడెక్స్‌తో చేసుకున్న ఒప్పందం ఫలితంగా రాష్ట్ర యువతకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత భవిష్యత్ లభిస్తుందని ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఎడెక్స్‌తో చేసుకున్న ఎంఓయూను తరువాయి 3 లో



# మీ విజయాలను.. మీరే రచించుకోండి



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** మీ విజయాలను మీరే రచించుకోండి అని వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి యువతకు దిశానిర్దేశం చేశారు. జీవితం పట్ల సరైన దృక్పధం కలిగి ఉండటం ఎంతో తరువాయి 2 లో

# ఏయూలో ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీ ప్రారంభం








▸▸ మొదటి పేజీ తరువాయి

చేయనున్నారు. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి వర్చువల్‌గా మాట్లాడుతూ మొత్తంగా రూ.18 కోట్లు అంచనా వ్యయంతో మెగా ప్రాజెక్టుగా దీనిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. తాజాగా కొద్దిరోజుల క్రితం మైలాన్ లేబొరేటరీ తమ సిఎస్ఆర్ నిధుల నుంచి రూ.1.8 కోట్లు అందించడానికి సంసిద్ధత తెలిపిందన్నారు. దీనికి జిల్లా కలెక్టర్ అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పనిచేస్తున్న సంస్థలు తమ ఉత్పత్తులను మార్కెట్‌లో విక్రయించడానికి, ఇతర దేశాలకు ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి అవసరమైన టెస్టింగ్, సర్టిఫికేషన్ వ్యవస్థగా ఏయూలో ఏర్పాటైన ఈ ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీ సేవలు అందిస్తుందన్నారు.



## అందుబాటులో ఫుడ్ సైన్స్ కోర్సు...

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇప్పటికే ఫుడ్ సైన్స్ టెక్నాలజీ రంగంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దే విధంగా కోర్సును రూపకల్పన చేసి నిర్వహిస్తోంది. 2022లో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ఈ కోర్సును ప్రారంభించగా గత రెండు సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నారు. నూతన విద్య విధానంలో సూచించిన విధంగా ఈ కోర్సులో మల్టీ ఎగ్జిట్, మల్టీ ఎంట్రీ ఆప్షన్‌ని కలిగి ఉంది. మొదటి సంవత్సరం పూర్తిచేస్తే సర్టిఫికేట్, రెండవ సంవత్సరం పూర్తిచేస్తే డిప్లమా, మూడవ సంవత్సరం పూర్తిచేస్తే డిగ్రీ, నాల్గవ సంవత్సరం పూర్తిచేస్తే ఆనర్స్, ఐదవ సంవత్సరం పూర్తిచేస్తే పీజీ డిగ్రీలను అందించే విధంగా ఈ కోర్సును డిజైన్ చేశారు. ఎంటర్‌ప్యూనర్‌షిప్ ఓరియంటెడ్‌గా ఈ కోర్సుకు వీసీ రూపకల్పన చేశారు. ఏయూలో ఈ కోర్సును చదువుతున్న విద్యార్థులు ఫుడ్ సైన్స్ రంగంలో రీసెర్చ్, ఇన్నోవేషన్ జరపడానికి ఉపయుక్తంగా ఈ ల్యాబ్ నిలవనుంది.

ప్రస్తుతం కెమిస్ట్రీ విభాగంలో ఏర్పాటైన ఈ ల్యాబ్‌ని త్వరలో ఏయూలో నూతనంగా నిర్మించిన ఎలిమెంట్ భవనంలోకి మార్చనున్నారు. తొలిదశలో రూ.5 కోట్లతో అవసరమైన అధునాతన పరికరాలు సమకూర్చారు. ఇప్పటికే డిఫెన్స్ ఫుడ్ రీసెర్చ్ ల్యాబరేటరీ(డిఎఫ్ఆర్ఎల్)తో ఏయూ అధికారులు చర్చించడం, ఇందులో భాగంగా మైసూరులోని డిఎఫ్ఆర్ఎల్ ల్యాబ్‌ని సందర్శించడం జరిగింది. వీరి సహకారం, సూచనలు సైతం స్వీకరించి భారీ స్థాయిలో ఫుడ్ టెస్టింగ్, ఇన్నోవేషన్ సెంటర్‌గా దీన్ని సిద్ధం చేస్తున్నారు. ఈ మెగా ప్రాజెక్టుకు దాదాపు రూ.18 కోట్లు వెచ్చించనున్నారు. వాగెనింగెన్ విశ్వవిద్యాలయం నుంచి మరొక రూ.5 కోట్లు సమకూరనున్నాయి. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ల్యాబ్‌గా దీనిని తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహనరెడ్డి సూచించారని వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి తెలిపారు. దానికి అనుగుణంగా ఈ మెగా ప్రాజెక్టును పూర్తిచేస్తామన్నారు. ల్యాబ్‌కి అవసరమైన పూర్తిస్థాయి అనుమతులకు దరఖాస్తు చేస్తున్నామన్నారు. రానున్న ఆరు నెలల కాలంలో ఫుడ్ టెక్నాలజీ, పరిశ్రమలకు ఉపయుక్తంగా నిలచే ఇన్నోవేషన్ కేంద్రంగా దీనిని తయారు చేస్తామన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో అత్యధికంగా లభించే పైనాపిల్, పనస, మామిడి పండ్లను శీతలీకరించి భద్రపరచడం, వీటి నుంచి ఉత్పత్తులను తయారుచేసి, వాణిజ్యపరంగా రైతులను లాభదాయకం చేయడం లక్ష్యంగా భవిష్యత్ పరిశోధనలు ఈ కేంద్రం నుంచి జరుపుతామని వీసీ తెలిపారు.

# ఏయూని సందర్శించిన పాఠశాల విద్యార్థులు



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్ర విశ్వవి ద్యాలయం న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగాన్ని నగరంలోని సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు ఇటీవల సందర్శించారు. న్యూక్లియర్ రేడియేషన్ అండ్ సేఫ్టీ అంశాలపై అవగాహన కోసం ఈ సందర్శన చేశారు. విభాగం ఆచార్యులు డాక్టర్ పి.వి. లక్ష్మి నారాయణ, డాక్టర్ ఎస్. అప్పన్నబాబు, డాక్టర్ ఎన్.వి.ఎస్. ఎం.లక్ష్మి, బోధనేతర సిబ్బంది విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. వర్సిటీని సందర్శించడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# మీ విజయాలను.. మీరే రచించుకోండి

▸▸ మొదటి పేజీ తరువాయి

అవసరమన్నారు. ఏయూ కెమిస్ట్రీ విభాగంలో విద్యార్థులకు ఉపయుక్తంగా నిర్వహిస్తున్న ఐదు రోజుల వర్క్‌షాప్ ‘ ట్రైనింగ్ ఫర్ ఇండస్ట్రీ 2కె 24ని ఆయన ఇటీవల ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిని తన జీవితంలో విజయాన్ని రుచిచూడాలని, విజయానుభూతిని ఆస్వాదించాలని సూచించారు. మీ జీవిత కథను మీరే రచించుకోవడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రతీ రోజు సమయం మనకు సరికొత్త అవకాశాలను కల్పిస్తుందన్నారు. విశ్వవిద్యాలయంలో ఉండే సమయం జీవితాన్ని నిర్మించుకునే కాలంగా నిలుస్తుంది అనడంలో ఇలాంటి సందేహం లేదన్నారు. అయితే ఆ కాలాన్ని ఏ విద్యార్థి ఎలా వినియోగించుకున్నాడు అనేదే ముఖ్యమన్నారు. క్యాంపస్‌కు వచ్చే అత్యధిక శాతం మంది విద్యార్థులు సాధారణ కుటుంబాల నుంచి వచ్చినవారేనన్నారు. అసాధారణ ప్రతిభ చూపడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశం ఉందన్నారు. ఈ దిశగా ప్రతి విద్యార్థి శ్రమించాలన్నారు. ప్రతీ విద్యార్థి తనపైతాను నమ్మకం కలిగి ఉండాలని సూచించారు. ఏయూలో కొత్త ఆలోచనలతో పనిచేసే యువతను దృష్టిలో ఉంచుకుని అవంతీ, ఎలిమెంట్, ఆ హబ్ వంటి స్టార్టప్ ఎకోసిస్టమ్‌ని అభివృద్ధి చేసామన్నారు. రసాయన శాస్త్ర విభాగం పూర్వవిద్యార్థి దేవ పురాణం ఎఫ్‌డిఏ డైరెక్టర్‌ని ఏయూకు తీసుకువచ్చిన విధానం, ఫార్మశీ హాస్టల్ నిర్మాణానికి విరాళం అందించడం, విభాగానికి కోట్ల రూపాయలు విలువచేసే ప్రయోగ పరికరాలను అందిస్తున్న విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ఇటువంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకుని అత్యున్నత స్థానాలకు చేరాలని విద్యార్థులకు సూచించారు.

ఓఎన్‌జీసీ సీజీఎం పీఎస్ రామారావు మాట్లాడుతూ ఎదుటి వారికి నిస్వార్ధంగా సహాయం చేయాలని, చిన్న సహాయం పొందినా కృతజ్ఞతతో ఉండటం అలవాటు చేసుకోవాలని సూచించారు. పూర్వవిద్యార్థి నరసింహ రాజు మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలు, పని సంస్కృతిని విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, విభాగాధిపతి ఆచార్య పి.శ్యామల, ఆచార్య బి.బి.వి శైలజ తదితరులు ప్రసంగించారు. పలువురు ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఈ వారం డాక్టరేట్లు

## సివిల్ ఇంజనీరింగ్‌లో కల్యాణికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని కుంచాల కల్యాణికి డాక్టరేట్ లభించింది. ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో 'స్థిరమైన పట్టణ నీటి నిర్వహణ, అంచనా-ఏకీకరణ' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా కల్యాణి వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య ఎం.జీ.మునిరెడ్డి పర్యవేక్షణలో కల్యాణి పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు కల్యాణికి అభినందనలు తెలియజేశారు.

## సివిల్ ఇంజనీరింగ్‌లో బేగమ్‌కు డాక్టరేట్




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని సహజాది బేగమ్‌కు డాక్టరేట్ లభించింది. ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ' ఇన్విస్టిగేషన్ ఆన్ ద ఎఫెక్ట్ ఆఫ్ సైన్‌డర్ లైట్‌వైట్ యాగ్రిగేట్ ఆన్ స్ట్రెన్త్ అండ్ డ్యూరబులిటి ప్రొపర్టీస్ ఆఫ్ ఎం20, ఎం30, ఎం40 గ్రేడ్స్ ఆఫ్ కాన్సన్‌ట్రేట్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా బేగమ్ వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య షేక్ యాజ్‌ధాని పర్యవేక్షణలో బేగమ్ పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు బేగమ్‌కి అభినందనలు తెలియజేశారు.

## కామర్స్‌లో బమ్మిడి శిల్పకు డాక్టరేట్




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని బమ్మిడి శిల్పకు డాక్టరేట్ లభించింది. ఏయూ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగంలో 'హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్-ఏ కేస్ స్టడీ విత్ రిఫరెన్స్ టు సెలక్ట్ డిగ్రీ కాలేజ్ ఇన్ ప్రైవేట్ సెక్టార్, విశాఖపట్నం' అనే అంశంపై చేసిన పరిశోధనలకుగాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా శిల్ప వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య సుబ్బారాయుడు పర్యవేక్షణలో శిల్ప పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు శిల్పకి అభినందనలు తెలియజేశారు.

# ఎడెక్స్ ఎంఓయూతో రాష్ట్ర యువతకు ఉన్నత భవిష్యత్

▶▶ మొదటి పేజీ తరువాయి

ఆయన వర్సిటీ ఉన్నతాధికారులతో కలిసి కలిసి వర్చువల్‌గా జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి, విద్యశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఉన్నత విద్యమండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి తదితరులు అమరావతి నుంచి పాల్గొన్నాను. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ దేశంలో మరేరాష్ట్రం ఇటువంటి కార్యక్రమాన్ని విద్యార్థులకు అందించడం లేదని, ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో ముందడుగు వేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చదువుకుంటున్న విద్యార్థి విదేశీ విశ్వవిద్యాలయాలు అందించే కోర్సులను ఉచితంగా పొందడం, సర్టిఫికేషన్ పూర్తిచేసే అవకాశం అందుకోవడం దీని ద్వారా సాధ్యపడుతుందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహనరెడ్డి విద్యారంగంలో తీసుకుంటున్న విప్లవాత్మకమైన నిర్ణయాలను రాష్ట్రంలో విద్యావంతులు, మేధావులంతా అభినందిస్తున్నారన్నారు. ఎడెక్స్ కోర్సుల ఏయూ ఫ్యాకల్టీ ఛాంపియన్ ఆచార్య ఎం.రాంజీ మాట్లాడుతూ ఇటువంటి కోర్సులను ఏపీ విద్యార్థులకు అందించడం ముఖ్యమంత్రి దర్శనీకతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఏయూ ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.శశిభూషణరావు, ఆచార్య కె.శ్రీనివాసరావు, టి.శోభశ్రీ, ఆచార్య టి.షారోన్‌రాజు, డాక్టర్ లక్ష్మీ నారాయణ, పలువురు ఏయూ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్రవిశ్వవిద్యాలయం కెమిస్ట్రీ విభాగంలో నూతనంగా నిర్మించిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్‌ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ఇటీవల ప్రారంభించారు. ఓఎన్‌జీసీ సంస్థ ఆర్థిక సహాయంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. విభాగ విద్యార్థులకు ఉపయుక్తంగా దీనిని అందించిన ఓఎన్‌జీసీ అధికారులకు, యాజమాన్యానికి వీసీ కృతజ్ఞతలు తెలిపారు. వర్సిటీ విద్యార్థులకు సౌకర్యాల కల్పనకు మరిన్ని సంస్థలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎన్‌జీసీ సిజిఎం పి.ఎస్ రామారావు, ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపల్ ఆచార్య కె.శ్రీనివాసరావు, విభాగాధిపతి ఆచార్య పి.శ్యామల, ఆచార్య కె.బసవయ్య , ఆచార్య బీవీవీ శైలజ, తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని

# విద్యార్థులకు అందించాలి

### రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్రవిశ్వవిద్యాలయం రీసెర్చ్‌స్కాలర్స్ మెస్‌ను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ఇటీవల సందర్శించారు. మద్యాహ్న భోజన సమయంలో ఆకస్మికంగా మెస్‌ని తనిఖీ చేసి పరిశోధక విద్యార్థులతో మాట్లాడారు. భోజన నాణ్యత ప్రత్యక్షంగా తెలుసుకోవడంతో పాటు విద్యార్థుల నుంచి వివరాలు అడిగితెలుసుకున్నారు. హాస్టల్ సిబ్బందితో మాట్లాడారు. హాస్టల్ పరిసరాలు, కిచెన్‌లను పరిశీలించారు. హాస్టల్ మెస్‌లలో సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులకు భోజన సదుపాయాలను హాస్టల్ వార్డెన్లు, చీఫ్ వార్డెన్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రిజిస్ట్రార్‌తో పాటు చీఫ్ వార్డెన్లు ఆచార్య బి.మునిస్వామి, ఆచార్య జి.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమత హాస్టల్‌ని సందర్శించిన రిజిస్ట్రార్




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్రవిశ్వవిద్యాలయం న్యాయ విద్యార్థుల వసతిగృహం సమతను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ఇటీవల సందర్శించారు. భోజన సమయంలో హాస్టల్ మెస్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. సిబ్బందితో పలు అంశాలపై మాట్లాడి సూచనలు చేసారు. హాస్టల్ చీఫ్ వార్డెన్, వార్డెన్‌లు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ జి.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఏయూను సందర్శించిన ఎన్‌ఓఏఏ చీఫ్ సైంటిస్ట్



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అమెరికాకు చెందిన నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్(ఎన్‌ఓఏఏ) చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ విజయ్ తల్లా ప్రగడ ఇటీవల సందర్శించారు. ముందుగా చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఏయూ వాతావరణ శాస్త్ర విభాగాన్ని సందర్శించి, అక్కడ ఆచార్యులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఏయూ వాతావరణ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న పరిశోధనలు, పరిశోధన వసతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విజయ్ తల్లాప్రగడ మాట్లాడుతూ వర్సిటీ పూర్వవిద్యార్థిగా తనకు వర్సిటీ సాధిస్తున్న విశిష్ట ప్రగతి ఆనందాన్ని ఇచ్చిందన్నారు. కొత్త ఆలోచనలతో ఏయూను తీర్చిదిద్దుతున్న విధానం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అమెరికాలోని అత్యున్నత విశ్వవిద్యాలయాలైన ఎంఐటి, హార్వర్డ్ వర్సిటీల తరహాలో ఏయూ అభివృద్ధి సాధిస్తోందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానన్నారు. ఏయూ ఇప్పటికే ప్రపంచానికి అవసరమైన ఎన్నో విలువైన మానవ వనరులను అందించిందన్నారు. తన భవిష్యత్ విజయానికి బలమైన పునాదులు ఏయూలో చదువుకున్న రోజుల్లో వేసుకున్నానాన్నరు. దానికి తాను ఏయూకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. ఏయూ నాక్ ఏ ప్లస్‌ప్లస్ గ్రేడ్‌తో 3.74 సిజీపీఏ సాధించడం ఏయూలో సాధిస్తున్న అత్యున్నత ప్రమాణాలకు నిదర్శనమన్నారు. ఏయూలో చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా తిరిగి తమ నైపుణ్యాలను, సామర్థ్యాలను నేటి తరం విద్యార్థులకు అందించే ప్రయత్నం చేయాలని సూచించారు. విద్యార్థులు ఎదగడానికి అనువైన పరిస్థితులు నేడు ఏయూలో పూర్తిస్థాయిలో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున డాక్టర్ విజయ్ తల్ల ప్రగడను వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, పాలకమండలి సభ్యులు, ఏయూ వాతావరణశాస్త్ర విభాగాధిపతి ఆచార్య పి.సునీత తదితరులు పాల్గొన్నారు.

# మార్చిలో ప్రవాసాంధ్ర సాహిత్యంపై సదస్సు

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ట్రాన్స్ డిసిప్లీనరీ రీసెర్చ్ హబ్, ఆస్ట్రేలియా తెలగుమల్లి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు, హిందీ, ఇంగ్లిషు భాషల్లో ప్రవాసాంధ్ర సాహిత్యం అంశంపై రెండురోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఇటీవల తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. ఏయూ టీఎల్‌ఎన్ సమాశ మందిరంలో మార్చి 1, 2 తేదీల్లో ఈ సదస్సు జరగనుంది. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు, సదస్సు కన్వీనర్ ఆచార్య ఏ.సీతారత్నం, సహ కన్వీనర్ ఆచార్య జె.విజయభారతి, డాక్టర్ కె.రాజమాణిక్యం, ఆచార్య త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# సైకాలజీ విద్యార్థులకు అభినందన

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్రవిశ్వవిద్యాలయం సైకాలజీ విభాగం విద్యార్థులను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. ఇటీవల జరిగిన 28వ అంతర్జాతీయ, 59వ జాతీయ ఇండియన్ అకాడమీ ఆఫ్ అప్లయిడ్ సైకాలజీ సదస్సుల్లో పాల్గొని, పలు అవార్డులను ఏయూ సైకాలజీ విద్యార్థులు సొంతం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయా విద్యార్థులను వీసీ ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి సదస్సుల్లో పాల్గొనడం వలన నూనత జ్ఞానాన్ని పొందడంతో పాటు నిపుణుల ద్వారా శాస్త్రీయ అవగాహన పెంచుకోవడం సాధ్యపడుతుందన్నారు. శాస్త్ర సంబంధంగా జరుగుతున్న పరిశోధనలు, ఆవిష్కరణలను తెలుసుకోవడానికి ఇటువంటి సదస్సులు ఉపకరిసాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు, సైకాలజీ విభాగాధిపతి ఆచార్య ఎం.వి.ఆర్.రాజు తదితరులు పాల్గొన్నారు.




# మార్కుల కోసం కాదు..
# ఉన్నత భవిష్యత్ కోసం చదవండి

## 10వ తరగతి విద్యార్థులకు వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి దిశానిర్దేశం

## భవిష్యత్ అంతా యువ ఎంటర్‌ప్రిన్యూర్‌లదేనన్న వీసీ

## ఈ దిశగా విద్యార్థులు ఆలోచన దృక్పథాన్ని మార్చుకోవాలని సూచన




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** మార్కుల కోసం కాకుండా ఉన్నత భవిష్యత్తే లక్ష్యంగా విద్యార్థులు చదువులో ముందుకు సాగాలని ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి అన్నారు. భవిష్యత్ అంతా ఇంటర్‌ప్రిన్యూర్‌లదేనని సూచించిన వీసీ ఈ దిశగా ఎదిగేందుకు విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి సన్నద్ధం కావాలన్నారు. ఆలోచనా దృక్పథాన్ని అంతర్జాతీయ అంశాలకు, భవిష్యత్ అవకాశాలకు అనుగుణంగా మార్చుకోవాలన్నారు. ఏపీ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్(ఆపుస్మ) విశాఖ జిల్లా ఆధ్వర్యంలో ఇటీవల ఏయూ స్నాతకోత్సవం మందిరంలో స్టూడెంట్ ఎన్‌రీచ్‌మెంట్(ఎస్ఈపీ) ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వీసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గొప్ప ఆలోచనలతోనే గొప్ప సమాజం సాధ్యమవుతుందన్నారు. బయటి సమాజంలోని చెట్లు వలే ప్రతి విద్యార్థిలోను ఓ ప్రత్యేక దాగివుంటుందన్నారు. దాన్ని వెలికితీసి అద్భుతాలు సృష్టించాలన్నారు. ఈ దిశగా విద్యార్థుల ఆలోచనలు ఉండాలన్నారు. మార్కుల కోసం మధన పడవద్దని, జ్ఞానం, నైపుణ్యాలే జీవితంలో నిజమైన సంపదగా నిలుస్తాయని సూచించారు. వాటిని సాధించడం ద్వారా విద్యార్థులు వారి కలల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోగలుగుతారన్నారు. మానసిక సన్నద్ధత, సానుకూల దృక్పథంతో పనిచేస్తే విజయం సులభంగా చేరువవుతుందన్నారు. విద్యార్థి కుటుంబ నేపథ్యం, నివసించే ప్రాంతం, మాధ్యమం వంటివి అతడి ప్రగతికి ఏమాత్రం అవరోధాలుగా నిలవవనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఉన్నత, సమాజ అవసరాలకు అనుగుణంగా ఆలోచనలు చేస్తే సాధారణ విద్యార్థులు కూడా అసాదరణ వ్యక్తులుగా ఎదగవచ్చున్నారు. మార్కుల కోసం కాకుండా నైపుణ్యం, విజ్ఞానం సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని సూచించారు. ఇక్కడ కష్టపడితే తరువాతి ఐదు దశాబ్దాలు ఉన్నతమైన జీవితాన్ని పొందడం సాధ్యపడుతుందనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు తమ సంతోషాలను, బాధలను తల్లిదండ్రులతో వంచుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఆత్మస్థైర్యంతో పరీక్షలకు హాజరు కావాలని, ఎన్ని మార్కులు వచ్చినా సానుకూలంగా స్వీకరించే తత్వాన్ని అలవరచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులను వీసీ సత్కరించారు. ఏయూ వీసీని డీఈవో ఎల్.చంద్రకళతో పాటు నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమానికి 3 వేల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులకు పలు రంగాల వ్యక్తిత్వ వికాస నిపుణులతో అవగాహన, ప్రేరణ కలిగించే ప్రసంగాలను అందించారు. ఆపుస్మ-రాష్ట్ర రాష్ట్ర ముఖ్య మార్గదర్శి ఎ. కృష్ణారెడ్డి, రాష్ట్ర కోశాధికారి ఎం.వి.రావు, అధ్యక్షుడు డాక్టర్ ఎస్.శ్రీని వాసరావు, కార్యదర్శి ఎం.వి.వి.సత్యనారాయణ, కోశాధికారి జి.శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.



# హాస్టల్‌లో వైద్య శిబిరం

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్ర విశ్వవిద్యాలయం అంతర్జాతీయ వసతి గృహంలో విద్యార్థులకు ఆరోగ్యం శిబి రం నిర్వహించారు. ఈ సంద ర్భంగా 200 మంది అంతర్జాతీయ విద్యార్థులకు ఆరోగ్య తనిఖీలు నిర్వహించినట్లు అంతర్జాతీయ వసతిగృహం చీఫ్ వార్డెన్ ఆచార్య ఆశాఇమ్మానియల్ రాజ్ తెలిపారు. బీపీ, షుగర్‌తో పాటు ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. మెడికేర్ హాస్పటల్ వైద్యులు ఈ శిబిరంలో పాల్గొన్నారు.



# ఏపీఎండీసీకి ఎంపికైన ఏయూ విద్యార్థులు

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపిఎండిసి) సంస్థలో ఉద్యోగాలకు ఏయూ విద్యార్థులు ఎంపికయ్యారు. ఏయూ ఎంహెచ్ఆర్ఎం కోర్సును చదువుతున్న ఎం.ఉషా రవి శ్రీ కిరణ్, ఎం.ఏ.నూకరాజు, ఎమ్మెస్సీ ఎన్విరార్‌మెంట్ సైన్స్ కోర్సును చదువుతున్న కుంచె అపూర్వలు ఏపిఎండిసిలో ఉద్యాగాలకు ఎంపికయ్యారు. వీరికి వార్షిక ఫ్యాకేజీ రూ.8.4 లక్షలు లభించింది. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో ఇటీవల అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వి.ఆర్.రెడ్డి, ఆచార్య జాలాది రవి, ఆచార్య అరుణ్ కుమార్, ఆర్ట్స్-కామర్స్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పి.మోహన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుత విద్య సంవత్సరంలో ఇప్పటి వరకు 700 మందికిపైగా ఏయూ విద్యార్థులు ప్రాంగణ నియామకాలకు ఎంపికయ్యారని ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వి.ఆర్.రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటి వరకు వర్సిటీలో 130 సంస్థల వరకు ప్రాంగణ నియామకాలు జరిపాయన్నారు. వీరికి సగటు రూ.4.5 లక్షల ఫ్యాకేజీ లభించిందన్నారు.



# ట్రాన్స్‌జెండర్లను ప్రోత్సహించాలి




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ట్రాన్స్ జెండర్స్ నూతన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా వారికి కూడా అవసరమైన వృత్తి నైపుణ్యం అందించే ప్రయత్నం జరగాలని ఏయూ ఆర్ట్స్ కామర్స్ కళా శాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహారావు అన్నారు. ఏయూ సెంటర్ ఫర్ సోషల్ ఎక్స్ క్లూజన్ అండ్ ఇంక్లూజివ్ పాలసీ ఆధ్వర్యంలో నీ తోడు సొసైటీతో సంయుక్తంగా నిర్వహించిన సోషల్ ఇంక్లూజన్ ఆఫ్ ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ- ఏ వే పార్వర్డ్ సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వారు ప్రస్తుతం చేస్తున్న యాచన వృత్తిని మానేసి గౌరవప్రదంగా జీవించే విధంగా వారికి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం స్వచ్ఛంద సంస్థలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంద న్నారు. కేంద్రం సంచాలకులు ఆచార్య పి.సుబ్బా రావు మాట్లాడుతూ సమాజంలో ట్రాన్సెజెండర్స్ అనేక రూపాల్లో వివక్షను, ఇబ్బందులను ఎదు ర్కొంటున్న విదానాన్ని వివరించారు. వీరిని సమాజం సానుకూలంగా స్వీకరించడం ఎంతో అవస రమన్నారు. న్యాయ కళాశాల ఆచార్యులు కె.సీతా మాణిక్యం మాట్లాడుతూ ట్రాన్సా జెండర్ల్ని సాధారణ పౌరులతో సమానంగా చూడాలని, వారి హక్కులను వారు పొందేలా అవగాహన కలి ్పంచాలన్నారు. చట్టబద్ధంగా వారికి సంక్రమించే హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. గం ట సుందర్ కుమార్, డాక్టర్ అమిత తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో కేంద్రం సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ యూనివర్శిటీ బ్యాడ్మింటన్
# మహిళా జట్టు ఎంపిక



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్రా యూని వర్శిటీ ఇంబం కాలిజియలు పోటీలతో పాటు బ్యాడ్జీ టెన్ ఇంటర్ యూనివర్శిటీ మహిళకుట్టు ఎంపిక సమతా కళా శాలలో జరిగిండ్, ఇంటర్ కాలిజియల్ మహిళా బ్యాడ్మింటన్ పోటీల్లో చైతన్య డిగ్రీ కళాశాల గాజువాక ప్రథమ స్థానంలోను. సమతా కళాశాల ద్వితీయ స్థానంలోను గాయత్రి కాలేజ్ తృతీయ స్థానంలో నిర్వాదిది. ఈ సందర్భంగా ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్, పూర్వ స్కేటింగ్ అసోసియేషన్ ప్రతినిధి ప్రసాద్ వికీగలకు ముయత ప్రధానం చేసారు. ఈసందర్భంగా ఇ స్పోర్ట్స్ ఆఫీసర్ జి. వెంకటేశ్వరరావు, ఎఐఎస్ ళాశాల పెద గోపికృష్ణ సమతా కళాశాల పిడి రామకృష్ణ గాయత్రి కళాశాల పిడి గౌరి, ఎసిటి జోషప్ కళాశాల పిడి డాక్టర్ ప్రవీణ్, డాక్టప్ కిరణ్మయి తదితరులు పాల్గొన్నాడు.

# ధరిత్రీ పరిరక్షణలో వృక్షాలు ప్రధానం





**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ధరిత్రీ సంరక్షణలో వృక్షాలు ఎంతో ప్రధాన భూమిక పోషిస్తాయని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ అన్నారు. ఆంధ్రవిశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయం పక్కనే నూతనంగా తీర్చిదిద్దిన క్రీడా మైదానంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం- ఎంవీపీ కాలనీ, పాండురంగాపురం శాఖల సంయుక్త సహకారంతో ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్ కార్యాలయ సిబ్బంది తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. శ్రమదానం చేసి శుభ్రం చేసిన ప్రాంగణాన్ని చూసి ఉద్యోగులను అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని ఇతర విభాగాల సిబ్బంది సైతం తమ పరిసరాలను పరిశుభ్రం గా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు, లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ ఏ.గోపాలరావు, అధ్యక్షుడు ఎం.పండు, సభ్యులు యు.ప్రకాష్, జానకి, ఇందిర, ఆచార్య జి.వీర్రాజు, ఫైనాన్స్ ఆఫీసర్ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సాయి సంహితకు వీసీ అభినందనలు



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** అంతర్జాతీయ క్రీడాకారిణి ఎ సాయి సంహితను ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆయన చాంబర్ లో అభినందనలు తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాయం లో మెకానికల్ ఇంజనీరింగ్ చదువు తున్న సాయి సంహిత 19 వ ఏసియన్ గేమ్స్ రోలర్ స్కేటింగ్ ఆర్టిస్టిక్ లో రెండు సిల్వర్, ఒక బ్రాంజ్ మెడల్ సాదించింది. ఈ సందర్భంగా ఆ క్రీడా కారిణి వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డిని మర్యాద పూర్వకంగా కలవడంతో వీసీ అభినందనలు తెలిపారు. గత నెల లో అమరావతి రిపబ్లిక్ డే పేరేడ్‌లో సైతం ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పాల్గొన్న సాయి సంహిత పాల్గొనడాన్ని ప్రశంసించారు. క్రీడలతోపాటు ఎన్‌సీసీలో కూడా జాతీయ స్థాయి ప్రతిభసాదించడం వలన ఉన్నత స్థానాలు అదిరోహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్, ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎస్. విజయమోహన్, వ్యాయామ విద్యా విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి, ఎన్‌సీసీ అధికారి ఆచార్య ఎస్.ఎం.యుగంధర్, సాహిత తల్లి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



## ఏయూ యోగా కేంద్రంలో
# సూర్య నమస్కారాలు

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్ర విశ్వవిద్యాలయం యోగా కేంద్రంలో రథస ప్తమిని పురస్కరించుకుని ఉదయం సూర్య నమస్కారాలు చేశారు. కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నర సింహారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యక్షదైవంగా భారతీయులు సూర్యనారాయణ మూర్తిని పూజించడం ఆనవాయితీ అన్నారు. మానసిక వికాసానికి, ఏయూ యోగా కేంద్రం నగరవాసులకు అత్యుత్తమ సేవలందిస్తోందన్నారు. యోగా విభాగం విద్యార్థు లు సూర్యనమస్కారాలు సాధన చేశారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422